ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
సోమవారం 25, మే 2026 www.prajajyothinews.com పేజీలు :10

# వడ్లు కొనక రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం

-కటింగ్‌ల పేరుతో రైతుల దోపిడి

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్





## సుల్తానాబాద్‌లో వేడెక్కుతున్న రాజకీయాలు..

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

సుల్తానాబాద్, మే 24: (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ రాజకీయాలు రోజురోజుకూ మరింత వేడెక్కుతున్నాయి. స్థానికంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య సాగుతున్న రాజకీయ పోరు ఇప్పుడు తీవ్ర స్థాయికి చేరుకుంది. నేతల మధ్య మాటల యుద్ధం రోజుకో కొత్త మలుపు తిరుగుతూ రాజకీయ వాతావరణాన్ని హీటెక్కిస్తోంది. “నువ్వెంత అంటే నువ్వెంత” అన్న తరహాలో పరస్పరం ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ రాజకీయాల్లో వేడి పుట్టిస్తున్నారు. దీంతో సుల్తానాబాద్ రాజకీయాలు ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల కాలంలో స్థానిక రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో నాయకుల మధ్య విభేదాలు బహిరంగ వేదికలపై కనిపిస్తున్నాయి. సభలు, సమావేశాలు, ప్రెస్‌మీట్లు, సోషల్ మీడియా వేదికలపై ఒక పార్టీ నాయకులు మరొక పార్టీ నాయకులపై నేరుగా విమర్శలు గుప్పిస్తున్నారు. అధికార పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని ప్రతిపక్షం ఆరోపిస్తుండగా, తాము చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రత్యర్థులు తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని అధికార పార్టీ నాయకులు ఎదురుదాడికి దిగుతున్నారు. అభివృద్ధి పనులు,



# మడిపల్లి అగ్నిప్రమాద బాధిత గౌడ కుటుంబాలను వెంటనే ఆదుకోవాలి



- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, మే24 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఈత వనం, తాటి వనం పూర్తిగా దగ్ధమై గౌడ సోదరులు తీవ్రంగా నష్టపోయిన ఘటనపై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈరోజు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఎమ్మెల్యే జరిగిన నష్టంపై ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం కారణంగా జీవనాధారం కోల్పోయిన గౌడ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు



# కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

# పదిర విద్యార్థికి పాలిసెట్లో 194వ ర్యాంక్....



ఎల్లారెడ్డిపేట మే 24( ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలంలోని పదరా గ్రామానికి చెందిన ఏదునూరి జశ్విత నిన్నటి పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పాలీసెట్ ఫలితాల్లో

# పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి



డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి
గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు
మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తి చేయాలి
మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో
పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి

# యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

**–యాదవ ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న మండల యాదవ సంఘం నాయకులు**



**గంభీరావుపేట మే 24 (ప్రజా జ్యోతి);** యాదవులు ఐకమత్యంగా ముందుకు సాగి అన్ని రంగాల్లో రాణించాలని గంభీరావు పేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేశం యాదవ్ లు అన్నారు. ఆదివారం రోజున ఇటీవల గెలుపొందిన ముచర్ల, లింగన్నపేట గ్రామాల యాదవ ప్రజా ప్రతినిధులను మండల యాదవ సంఘం ఆద్వర్యంలో నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచుకున్నారు. ఈసందర్బంగా కృష్ణ కాంత్ మాట్లాడుతూ, విద్యావంతులను ప్రోత్సహించి ఉన్నత స్థితిలో ఎదిగేందుకు సంఘం కృషి చేయాలన్నారు. చిన్న, పెద్ద తారతమ్యాలు లేకుండా అందరూ సహకరించుకుంటే అన్నిరంగాల్లో ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు చెవుల మల్లేశంయాదవ్ మండల నాయకులు గొడుగు దేవయ్య యాదవ్, బినేమెని శ్రవణ్ యాదవ్, ప్రజాప్రతినిధులు స్వామి, యాదవ్ రమ్య యాదవ్ చిగురు యాదమ్మ కావేటి మౌనిక యాదవ్ పర్శరాములు యాదవ్ జుట్టు శ్రీనివాస్ కట్ట స్వామి యాదవ్ మాషణపేట దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు జాతీయ స్థాయి గుర్తింపు



**గంభీరావుపేట మే 24 (ప్రజా జ్యోతి);** గంభిరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ మరియు పీజీ కళాశాల పర్యావరణ పరిరక్షణ హరి త కార్యక్రమములో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కళాశాలకు "ప్లాటినం సస్టైనబుల్ క్యాంపస్ పార్ట్నర్ " జాతీయస్థాయి గుర్తింపు లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. . వి. విజయలక్ష్మి తెలిపారు. ఆదివారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్, ఎన్విరాన్ మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ ఎన్విరాన్ మెంట్ ప్రోగ్రాం – జాతీయ సుస్థిర క్యాంపస్ మిషన్ 2026లో భాగంగా ఈ అవార్డును ప్రకటించారని ప్రిన్సిపాల్ తెలిపారు. గత నెల 22 నుండి 29 వరకు నిర్వహించిన ధైత్రి వారోత్సవాలను పురస్కరించుకొని కళాశాలలో చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలకు గాను ఈ గుర్తింపు దక్కిందన్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు అనుగుణంగా కళాశాల క్యాంపస్ లో మొక్కలు నాటడం, నీటి పొదుపు, పరిశుభ్రత నిర్వహణ, విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ పై విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఈ అవార్డు లభించిందన్నారు. జూన్ 1న గచ్చిబౌలిలోని శాంతి సరోవర్ గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో జరగబోయే సస్టైనబుల్ క్యాంపస్ ఇంప్లాక్ట్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2026 సదస్సుకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆహ్వానం అందిందన్నారు. జాతీయస్థాయి గుర్తింపు లభించడంలో కీలక పాత్ర పోషించిన వృక్ష శాస్త్ర అధ్యాపకులు సూచరణ్ ను ప్రిన్సిపాల్ అభినందించారు. అదేవిధంగా ఈ గుర్తింపు రావడానికి సహాయ సహకారాలు అందించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్. డాక్టర్. ఎం. ప్రభాకర్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. జె. శ్రావణ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్. పి. ఓ. పాక ధర్మపురి, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్. ఆదివిష్ణు, డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ వి. వాణి, డాక్టర్. కేవీ బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, మహేష్, దీపికా, భార్గవి, శంకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఈ అవార్డును అందరూ కలిసి సాధించిన విజయమని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# రజి కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకత్వం

**– ఆర్థిక సాయం అందించిన జువ్వాడి నర్సింగ్ రావు**
**– కుటుంబానికి ధైర్యం చెబుతూ పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు**



**కోరుట్ల మే 24 ప్రజాజ్యోతి** కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రజి ఉద్దీన్ ఆకస్మిక మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిన్న మరణించిన రజి ఉద్దీన్ కుటుంబాన్ని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య చేతుల మీదుగా రజి ఉద్దీన్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన నాయకులు, పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రజి ఉద్దీన్ పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేసిన నాయకుడని, మైనార్టీ వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని నాయకులు కొనియాడారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైస్ , జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, కౌన్సిలర్ రిజ్వాన్, రహీం, విజయ్, వాసీమ్, మాజీ కౌన్సిలర్ నయీమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహీం, రంజిత్, శంకర్, రఫీ, షీజ్జు, అస్లాం, సోహిల్, ఎన్ఆర్ఐ సెల్ నాయకుడు చంద్, కుటుంబ సభ్యులు, వార్డు ప్రజలు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా రేణుక ఎల్లమ్మ 55వ వార్షికోత్సవ వేడుకలు



**గంభీరావుపేట మే 24 ( ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండల కేంద్రంలో స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 55 వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారికి మంగళహారతులు సమర్పించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు గౌడ సంఘం పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

## అందుబాటులో పచ్చిరొట్ట, జీలుగ విత్తనాలు




**చొప్పదండి, మే 24 (ప్రజా జ్యోతి):** చొప్పదండి, ఆర్నకొండ సింగిల్ విండోలలో రైతులకు పచ్చి రొట్టె ఎరువులు, జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి మమత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని వెళ్లి రైతులు కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు. 30 కేజీల బ్యాగు రెండున్నర నుండి మూడు ఎకరాల వరకు విత్తనం వేసుకోవచ్చని చెప్పారు. జీలుగ 30 కేజీల సంచి ధర రు. 2452. 50 ఉంటుందని తెలిపారు.

## కాంగ్రెస్‌లోకి పలువురు నాయకుల చేరిక



**కొడిమ్యాల, మే 24, (ప్రజాజ్యోతి):** మండలం తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ గూటికి చేరారు. బీజేపీ మండల మాజీ ఉపాధ్యక్షులు బొక్కెన అరుణ్ కుమార్, కోడం భాస్కర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు దంతుక శ్రీనివాస్, బొక్కెన రవి, మల్యాల సంతోష్, మైనార్టీ నాయకులు నదీమ్, దంతుక ఉదయ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి చొప్పదండి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాకల మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు బొక్కెన కిషన్, రెడ్డి సంఘం అధ్యక్షులు, వార్డు సభ్యులు నరెడ్ల గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు లో ప్రభుత్వం పూర్తిగా విఫలం

–మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,



**ఎండపల్లి, మే 24, ప్రజా జ్యోతి** వడ్లు కొనడంలో రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా మంత్రి గా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూర్తిగా విఫలం అయ్యారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి లో ధాన్యం కొనుగోలులో రైతు సమస్యలపై మండల నాయకులతో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. ధాన్యం కల్లాల్లో పోసి నెల రోజులు గడిచినా ప్రభుత్వానికి పట్టింపు లేదని దుయ్యబట్టారు. ఇది రైతులను నట్టేట ముంచే ప్రయత్నంగా అభివర్ణించారు. వడ్లు కొనడం లో ప్రభుత్వం జిల్లా మంత్రి గా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూర్తిగా విఫలం అయ్యారని,అన్నదాతల బతుకు ఆగమవుతున్న జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి రైతులంటే పట్టింపు లేదనీ, సంపాదన పై ఉన్న దృష్టి, నియోజకవర్గ ప్రజలపై లేకపోవడం శోచనీయమని అన్నారు. రైతులు అరిగోస పడుతున్న ఏనాడైనా ధాన్యం కొనుగోలు క్షేత్ర స్థాయి పరిస్థితులపై సమీక్ష చేశారా, అని ప్రశ్నించారు, కల్లాల్లో ధాన్యం కుప్పల తెప్పలుగా పోసి ఉండటం, వర్షాల భయంతో రైతులు అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని వేచి చూస్తున్నారు, లారీలు రావటం లేదు.కాంటా వేసిన ధాన్యాన్ని తీసుకెళ్లేందుకు సరిపడా వాహనాలు లేవు.సమీప జిల్లా పెద్దపల్లి లో కోతలు ఎందుకు లేదు.,మరీ మీరు మంత్రి గా ఉన్న జగిత్యాల జిల్లా లో కోతలు ఎందుకు అవుతుంది అని మీ అసమర్థత వల్ల కాదా అని ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సింహాచలం జగన్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# రైతుల కోసం రంగంలోకి దిగిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**– ధాన్యం కొనుగోలు కేంద్రాలకు స్వయంగా లారీలను తీసుకువచ్చిన ఎమ్మెల్యే.**

**– జాతీయ రహదారిపై లారీలను ఆపి ధాన్యం మిల్లులకు తరలించడానికి సహకరించాలని లారీ యజమానులను కోరిన ఎమ్మెల్యే.**



గంగాధర మే 24: (ప్రజా జ్యోతి): కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని మర్చిపోకుండా కొనుగోలు కేంద్రాలపై నిత్యం పర్యవేక్షణ చేస్తూ రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. కేంద్రాల్లో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం లారీల కొరతతో మిల్లులకు తరలించడం ఇబ్బందిగా మారింది. రైతుల ఇబ్బందులను గ్రహించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి ఇబ్బందులను తీర్చడానికి స్వయంగా రంగంలోకి దిగారు. ఆదివారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాకు సమీపంలో కరీంనగర్ జగిత్యాల జాతీయ రహదారిపై వెళుతున్న లారీలను మంగపేట చెక్పోస్ట్ వద్ద ఎమ్మెల్యే ఆపారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలింపుకు సహకరించాలని లారీల యజమానులతో మాట్లాడారు. అంతేకాకుండా తానే లారీలో కూర్చుని స్వయంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లారు. లారీ లోడింగ్ తర్వాత మిల్లులకు తరలించిన వెంటనే అన్లోడ్ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా నిత్యం చొప్పదండి నియోజకవర్గం లోని కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి పర్యవేక్షిస్తూ రైతుల ఇబ్బందులను ఎప్పటికప్పుడు తొలగిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కనగర్తి గ్రామపంచాయతీలో ఉద్రిక్తత.. కార్యదర్శిపై సర్పంచ్ దురుసు ప్రవర్తన ఆరోపణలు

**ఇల్లందకుంట మే 24 (ప్రజాజ్యోతి):**ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామపంచాయతీలో ఇటీవల చోటుచేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామంలోని సఫాయి మల్టీపర్పస్ వర్కర్లకు పంచాయతీ కార్యదర్శి వేల్పుల క్రాంతి కుమార్ నిబంధనల ప్రకారం జీతాలు విడుదల చేయగా, ఈ విషయంపై గ్రామ సర్పంచ్ రామంచ సంపత్ కార్యదర్శిపై దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. గ్రామపంచాయతీ కార్యాలయంలోనే సర్పంచ్ ఆగ్రహం తో మాట్లాడటమే కాకుండా, అక్కడ ఉన్న ఫర్నిచర్‌ను తన్నుతూ అస భ్యకరంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో ఇటువంటి ప్రవర్తన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్న సమయంలో వారిపై బెదిరింపులు, అవమానకర వ్యాఖ్యలు చేయడం తగదని పలువురు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే




దృష్టి సారించి, పూర్తి స్థాయి విచారణ జరిపి తగిన చర్య లు తీసుకోవాలని గ్రామ ప్రజలు, ఉద్యోగ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**మల్యాల,మే 24,ప్రజా జ్యోతి:** జ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. సెలవు దినం కావడంతో తెలంగాణ రాష్ట్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు . ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు . తాగునీరు, క్యూలైన్లు, ప్రసాద పంపిణీ, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. రద్దీ దృష్ట్యా పోలీసు సిబ్బంది భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి.. చిన్నకోమటిపల్లిలో విషాదం



**ఇల్లందకుంట మే 24(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలం చిన్నకోమటిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మారపల్లి మధునయ్య ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బ తాకి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల మధ్య బయట పనులకు వెళ్లిన మధునయ్య అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కుప్పకూలినట్లు సమా చారం. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స కోసం ప్రయత్నిం చినప్పటికీ పరిస్థితి విషమించి ఆయన మృతి చెందినట్లు తెలిసింది. మధునయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామస్థులు ఆయన మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లాలో ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసర పరిస్థితులు తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని, తగినంత నీరు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**తిమ్మాపూర్, మే 24 ( ప్రజాజ్యోతి ) :–** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎస్ ఆర్ ఎస్ పి ఆయకట్టు వద్ద చెట్టుకు ఊరివేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన యువకున్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన యువకుడు సదాశివపల్లే కు చెందిన జార్తి శ్రీనిద్ గా గుర్తించారు, మృతుడి చేతులు కట్టేసి ఉండగా ఇది ఆత్మహత్య లేక హత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఎల్ఎండి పోలీసులు తెలిపారు.

# డివివో గా పదోన్నతి పొందిన శ్రీనివాస్ గౌడ్ కు ఘన సన్మానం



**ఇల్లంతకుంట మే 24(ప్రజజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో గతంలో ఎంపిడిఓ గా విధులు నిర్వర్తించిన గున్నాల శ్రీనివాస్ గౌడ్ డివివో గా సిద్ధిపేట జిల్లా విజిలెన్స్ అధికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా ఆదివారం వల్లంపట్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక సిడిపివో నాయిని ఎల్లయ్య, మండల గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ్,సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్,మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాస్ యాదవ్,కట్ట నర్సింహా రెడ్డి,నాయిని ధర్మయ్య, నాయిని రమేష్, నేరెళ్ల శ్రీనివాస్,నాయిని మల్లేశం, పులి మల్లేశం,కీసరి రవి,నేరెళ్ల రాజు కాసారపు పర్శరాములు, నాయిని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 11 కెవి లూజు వైర్లు షార్ట్ సర్క్యూట్తో 150 కట్టలు పశుగ్రాసం దగ్ధం



**గంభీరావుపేట మే 24 (ప్రజా జ్యోతి);** గంభీరావు పేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో ఆదివారం రోజున పొలాల వద్ద 11 కె.వి విద్యుత్తు వైర్లు కిందికి వేలాడుతుండడంతో ఈదురు గాలులకు రెండు లైన్లు టచ్ ఐ మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా పంట పొలాలలో ఉన్న రైతుల 150 పశుగ్రాసం గడ్డి కట్టలు మరియు బోరు మోటర్లు, బాయ్ మోటార్ల యొక్క వైర్లు, పైపులు పూర్తిగా దగ్ధమయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదు అని, ఏఈ కి ఫోన్ చేస్తే సమాధానం దాటవేస్తున్నాడని మండిపడ్డారు. ఇప్పటికైనా స్పందించి లూజ్ వైర్లను సరిచేయాలని రైతులు విద్యుత్ అధికారులని కోరారు.

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

**– మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య.**



**కొనరావుపేట, మే.24 (ప్రజాజ్యోతి)** పేదల సొంతింటి కలను నిజం చేయ ండమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకా యల ఎల్లయ్య అన్నారు. .కొనరావు పేట మండలం సుద్దాల గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యవని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవ ప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకో వాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, సర్పంచ్ కుంటెల్లి నాగరాజు,మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు,నాయకులు నిరటి సంజీవ్,కనక సిద్దిరములు, ఉప్పుల గంగయ్య,సురేష్, తదితరులు పాల్గొన్నారు,

# టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**ఇల్లందకుంట, మే 24(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరిపారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం పార్టీ బలోపేతానికి, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడంలో ఆయన సేవలు విశేషమన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమన్వయంతో ముందుకు నడిపించే నాయకత్వం ఆయన సొంతమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, బీసీల సాధికారత, సామాజిక న్యాయం కోసం ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది శివకుమార్, కాంగ్రెస్ నాయకులు కనుమల్ల సంపత్, ఎక్కిటి సంజీవరెడ్డి, సర్పంచులు కోరుకండ్ల శ్రీనివాస్, ఆరెల్లి రమేష్, బైరెడ్డి కొండల్ రెడ్డి, జిల్లెల్ల సందీప్ రెడ్డి, మర్రి వీరారెడ్డి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గైకోటి రాజు, దంసాని తిరుపతి, భోగం పృథ్వీరాజ్, ఆరే రమేష్ రెడ్డి, గూడపు ఓదెలు, మారపల్లి వేణు, కొత్తూరు రాజేందర్, జక్కు కుమార్, మారేపల్లి వంశీ, జలంధర్ రెడ్డి, ధార నరేష్, బోయిన్ విష్ణు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**సన్ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి**

**గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు**

**మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తి చేయాలి**

**మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి**

**....ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి**



**పెద్దపల్లి ప్రతినిధి, మే 24 ప్రజా జ్యోతి;** పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ధాన్యం కొనుగోళ్లపై ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పౌర సరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు, పాల్గొన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, యాసంగి-2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహించిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంత్రివర్గం సన్ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసంమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషాలను పొలాల్లో కాల్చకుండా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో టామ్టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల అనంతరం కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ తరపున అవసరమైన ఖర్చులను రీయింబర్స్‌మెంట్ చేస్తామని తెలిపారు. 100 శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మంత్రివర్గం సన్ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారుఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని జిల్లా సహకార అధికారి శ్రీ మాల, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,జిల్లా మేనేజర్ శ్రీకాంత్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ అసత్యపు ఆరోపణలు

## -కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్



పెద్దపల్లి ప్రతినిధి, మే 24 ప్రజా జ్యోతి; అభివృద్ధికి మారుపేరు విజయరామణ రావు ఐతే, అక్రమ దందాలకు కేరఫ్ దాసరి మనోహర్ రెడ్డి అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్లో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య పై చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి నియోజకవర్గం అవినీతి, అక్రమాల అడ్డాగా మారిందని ఆరోపించారు. మట్టి, ఇసుక దందాలు విపరీతంగా పెరిగాయని, రైతుల నుంచి వడ్ల కొనుగోళ్ల సమయంలో తరుగు పేరుతో భారీగా దోపిడీ జరిగిందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హయాంలో ప్రజా సమస్యలు పట్టించుకోకుండా అక్రమ వ్యవహారాలకు ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన రోడ్లు, డ్రైనేజీలు నాణ్యత లేకుండా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా పలనలో మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడిన తర్వాత కేవలం రెండు నెలల్లోనే దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీల మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించామని పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని, వడ్ల కొనుగోళ్ళ ప్రారంభమైన నాటి నుంచి ప్రతి కొనుగోలు కేంద్రాన్ని స్వయంగా సందర్శిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎక్కడా కటింగ్స్ లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని, మరో వారం రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం తప్ప అభివృద్ధిపై మాట్లాడే స్థితిలో లేరని విమర్శించిన సురేష్ గౌడ్ గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. దమ్ముంటే బీఆర్ఎస్ నాయకులు ప్రజల ముందుకు వచ్చి చర్చకు సిద్ధపడాలని సవాల్ విసిరారు. ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే విజయరమణారావుపై, కాంగ్రెస్ నాయకులపై అసత్యప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు కూడా వాస్తవాలను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న శ్రీ అద్వైతానంద భారతి స్వామిజీ



వేములవాడ,మే,24:ప్రజాజ్యోతి. వేములవాడలోఆదివారం రోజు న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవ స్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని శ్రీ శ్రీ అద్వైతానంద భారతి స్వామిజీ, అవని శృంగేరి జగద్గురువులు శంకరాచార్య మహాసంస్థానం వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర సరస్వతి అంత్య పుష్కరాలు, కాళేశ్వరం దర్శనం అనంతరం ఆయన వేములవాడకు విచ్చేశారు. ఆలయానికి చేరుకున్న స్వామిజీకి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తివాచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించగా, ఆలయ అర్చకులు ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా భిక్షా వందనం సమర్పించారు. అనంతరం ఆలయ ఈవో రమాదేవి స్వామిజీకి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అడ్వైజర్ శ్రీ గోవింద హరి , ఆలయ డీఈవో భాస్కర శర్మ ఏఈఓ లు జి. శ్రావణ్ కుమార్, జి అ శోక్ కుమార్ ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

## కరాటేలో వేములవాడ విద్యార్థుల సత్తా



వేములవాడ,మే,24:ప్రజాజ్యోతి. కరీంనగర్లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం సూపర్ ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో వేములవాడ ఓకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలను కైవసం చేసుకుని సత్తా చాటారు. విజేతలుగా నిలిచిన బి. క్రాంతికుమార్, బి. తపస్వి, ఎండి. ఆయాష్, బీఆర్. వేదత, ఎస్కే సాహిల్, వి. అవతిక, ఎండి. వసీం, ఆహిల్, ఎస్. శ్రీవల్లి, ఈ. నిపుణశ్రీ, డి. భవ్యశ్రీ, ఎన్. మనస్వినిలను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో వేములవాడ కీర్తిని చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఓకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, సీనియర్ జర్నలిస్టు అబ్దుల్ మన్నాన్, సీనియర్ కరాటే మాస్టర్లు కె. వసంత్‌కుమార్, మొండయ్య, సురభి వేణుగోపాల్, గౌరు రాజిరెడ్డి, ఇప్ప శ్రీనివాస్‌తో పాటు వివిధ జిల్లాల కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.

## జీనియస్ ర్యాంకింగ్ చదరంగం పోటీలకు విశేష స్పందన



కరీంనగర్ టౌన్, మే24(ప్రజాజ్యోతి)కరీంనగర్ శ్రీ చైతన్య యూత్ క్లబ్ భగత్ నగర్ లో ఆదివారం నిర్వహించిన జీనియస్ ర్యాంకింగ్ చెస్ పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచినుంచి 125 మంది చదరంగం క్రీడాకారులు తమ మేధాశక్తిని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూరు(రూరల్) సిఐ ఆర్ కృష్ణ జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య పాల్గొని మొదటి ఎత్తు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ మాట్లాడుతూ పిల్లలకు చదరంగంతో మేధాశక్తితో పాటు ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ పిల్లల ప్రతిభను వెలికి తీయడానికే ర్యాంకింగ్ చదరంగం పోటీలు నిర్వహిస్తున్నామని ఈ టోర్నమెంట్ లక్ష్మీనారాయణ సోలార్ ఎంటర్‌ప్రైజర్ వారి సహకారంతో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్, లక్ష్మీనారాయణ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ మేనేజర్ శ్రీనివాస్ ఎండి కుమారస్వామి,, చైతన్య యూత్ క్లబ్ సభ్యులు పండుగ నాగరాజు,కరీంనగర్ జిల్లా డెమొక్రటిక్ డెవలప్మెంట్ కార్యదర్శులు కంకటి సృజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, రాకేష్, చీఫ్ ఆర్బిటర్ తరుణ్, అరుణ్, ఆర్బిటర్లు అభిరామ్, నితిన్, రేవిక్, స్వాతి, ప్రభుదేవా, వరుణ్, విశాల్ , అజయ్ క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

### -రేపా ఆధ్వర్యంలో



ఎల్లారెడ్డిపేట మండలంలోని 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ మార్కులు ఎంసెట్ లో ఉత్తమ ర్యాంకులు సాధించిన 43 మంది మండల పరిధి లోని వివిధ గ్రామాల విద్యార్థులను వారి తల్లిదండ్రులతోపాటు ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నరిటైర్డ్ ప్రొఫెసర్ ణతీ శివారెడ్డి మాట్లాడుతూ క్రమ శిక్షణతో పట్టుదలగా శ్రమిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని మీరు పెంచుకునే మీ జ్ఞానమే మీ సంపద అని చెప్పారు. విశిష్ట అతిథులుగా హాజరైన సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘము అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉన్నత విలువలతో మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని మంచి స్నేహాలను అలవాట్లను అలవరచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఖాజు తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు కుంబాల మహేందర్ రెడ్డి ఖూూ లో పలువురు తెలుగు ప్రజలకు సేవలు అందిస్తున్న బంధారపు శ్రీనివాస్ రెడ్డి మండల రెడ్డిసంక్షేమసంఘము అధ్యక్షులు కుంబాల సుధాకర్ రెడ్డి =జూూ అధ్యక్షులు మోతె దేవరెడ్డి కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి వెంకట్ రెడ్డి యామగొండ బాల్ రెడ్డి నాయిని భాస్కర్ రెడ్డి వెంకట్ రాం రెడ్డి తిరుపతి రెడ్డి కోల బాపురెడ్డి రావులఎల్లారెడ్డి ముత్యంరెడ్డి లింగారెడ్డి నిమ్మ నారాయణరెడ్డి మెంతన నారాయణరెడ్డి మోతె మల్లారెడ్డి రాగుల మల్లా రెడ్డి బంధారపు లక్ష్మారెడ్డి గుర్రాల రాజిరెడ్డి మర్రి నరేష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పొన్నాల బాల్ రెడ్డి దాడిగల లక్ష్మారెడ్డి కన్నవేణి ఎల్లారెడ్డి నిమ్మ దేవరెడ్డి ఇరిగేషన్ ఇంజనీర్ వెంకట్ రెడ్డి సాదు మహేందర్ రెడ్డి సర్పంచులు వెంకట్ రెడ్డి బాపు రెడ్డి ఉపసర్పంచ్ బంధారపు బాల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాం రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్ నర్సిహ్మారెడ్డి ఇంకా =జూూ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆలయంలో సిబ్బంది కొరత..!



**వేములవాడ,మే,24:ప్రజాజ్యోతి.** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి దేవాలయంలో సిబ్బంది కొరత ఏర్పడుతుంది. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో వెలిగించే గండ దీపం ఆలయంలో సక్రమంగా వెలగకపోవడంతో భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలో తగిన సిబ్బంది లేకపోవడం వల్ల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానిక సిబ్బంది చెబుతున్నారు. భక్తుల విశ్వాసాలకు భంగం కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకుని, అవసరమైన సిబ్బందిని నియమించాలని స్థానికులు మరియు భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా దేవాదాయ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

## పొలంపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు



**తిమ్మాపూర్ , మే 24 ( ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని పొలంపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక యెల్లమ్మ పట్నాలు వేస్తున్న సందర్భంగా ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్,సంఘం అధ్యక్షులు పడాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ బూడిగే కొండయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ బండారి రమేష్ గౌడ్,ఉప సర్పంచ్ మేరుగు మోహన్ గౌడ్, గౌడ కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు, గ్రామంలోని పోచమ్మ కు బైండ్ల పూజారులచే డప్పు చప్పుల్లతో అట పాటలతో ఘనంగా పోచమ్మ బోనాలు చేయడం జరిగింది.నాయకులు, ప్రజలు తదితరులు పాలుగోన్నారు.

## పదిర విద్యార్థికి పాలిసెట్లో 194 వా ర్యాంక్....



**ఎల్లారెడ్డిపేట మే 24( ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండల ంలో ని పదరా గ్రామానికి చెందిన ఏదునూరి జశ్వి త నిన్నటి పాలి టెక్నిక్ ఎంట్రన్స్ పాలీసెట్ ఫలితాల్లో రాష్ట్ర194 ర్యాంకు సాధిం చింది పదవ తరగతిలో 567 మార్కులతో సాధి ంచిన ది తల్లిదండ్రులు ఎదుగురి శ్రీనివాస్ రాణీలు సంతోషం వ్యక్తం చేశా రు. భవిష్యత్తులో ఐఏ ఎస్ ఐఏఎస్ సాధిస్తారని జశ్విత తెలిపింది.

## బ్లూ బెల్స్ పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం



**కరీంనగర్ ఎడ్యుకేషన్, మే 24 (ప్రజాజ్యోతి)** స్థానిక హనుమాన్ నగర్‌లోని బ్లూ బెల్స్ పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నేడు ఘనంగా జరిగింది. గత నెల 27వ తేదీన ప్రారంభమైన ఈ శిబిరంలో కరాటే, అబాకస్, హ్యాండ్‌రైటింగ్, డాన్స్, ట్రెడిషనల్ గేమ్స్, రోబోటిక్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చెస్ వంటి పలు విద్యా మరియు వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొని వివిధ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు. ప్రత్యేకంగా పదో తరగతి విద్యార్థులకు గణితము, భౌతిక శాస్త్రం మరియు రసాయన శాస్త్రాలలో ఫండమెంటల్స్‌పై ప్రత్యేక శిక్షణ అందించారు. వేసవి శిక్షణతో పాటు ఆటపాటల ద్వారా విద్యార్థులు సులభంగా విషయాలను అర్థం చేసుకొని తమ ప్రాథమిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. శిబిరం ముగింపు సందర్భంగా బ్లూ బెల్స్ పాఠశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ శ్రీమతి జంగ సునీత మనోహర్ రెడ్డి వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ముఖ్యంగా రోబోటిక్స్ ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకోగా, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా జంగ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, “వేసవి శిబిరాల ద్వారా పిల్లలు మొబైల్, టీవీలకు పరిమితం కాకుండా తమ సమయాన్ని సృజనాత్మకంగా వినియోగించుకొని మేధాశక్తిని పెంపొందించుకుంటారు. విద్యతో పాటు వినోదాత్మక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇవి ఎంతో దోహదపడతాయి” అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిరెడ్డి సురేందర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి

### బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్;



**బోయినిపల్లి,మే 24 (ప్రజా జ్యోతి )** బోయినిపల్లి మండలం తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ లు రాకపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలు డిగ్రీ కళాశాలలు ఫార్మసీ కళాశాలలు విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు రాలేవు అని టీసిలు ఇవ్వకుండా విద్యార్థిని విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ప్రత్యేక చొరవ తీసుకుని పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి నాయకులు బత్తిని అనిల్ కుమార్ రాకేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వడ్లు కొనక రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం

### -కటింగ్‌ల పేరుతో రైతుల దోపిడి
### - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మారం,మే24(ప్రజాజ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి వడ్లు కొనడం లేదని ఆరోపిస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వడ్ల కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. పొలాల్లో ధాన్యం కుప్పలుగా పేరుకుపోయి ఉండగా,వర్షాల భయంతో రైతులు అరచేతిలో ప్రాణం పెట్టుకుని వేచి చూస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు లారీలు రావడం లేదని, కాంటా వేసిన ధాన్యాన్ని తరలించేందుకు వాహనాల కొరత తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక బస్తాకు సగటున 3.2 కిలోల వరకు కటింగ్ చేస్తున్నారని, క్వింటాల్‌కు 7.5 కిలోల వంకు నష్టం జరుగుతోందని ఆరోపించారు. హమాలీ చార్జీ పేరుతో ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 60 చెల్లిస్తున్నప్పటికీ అదనంగా మరో రూ. 20 రైతుల వద్ద నుంచి వసూలు చేస్తున్నారని తెలిపారు. లారీ లోడింగ్ కోసం ఒక్కో బస్తాకు రూ. 2 చొప్పున వసూలు చేస్తున్నారని అన్నారు. ధాన్యం కల్లాల్లో పోసి నెల రోజులు అవుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం రైతులను నట్టేట ముంచే చర్యగా అభివర్ణించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 15.11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు కేవలం 8.06 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. ఇంకా 7.05 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. జగిత్యాల జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వస్తుందని అంచనా వేసినా, ఇప్పటివరకు 3.50 లక్షల టన్నులు మాత్రమే మార్కెట్‌కు చేరాయని చెప్పారు. అందులో 2.30 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని, రైతులకు రూ. 353.71 కోట్ల మేర చెల్లింపులు జరిగాయని వివరించారు. జిల్లాలో 441 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ రైతులకు సరైన సేవలు అందడం లేదన్నారు. పెద్దపల్లి జిల్లాలో 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ఉండగా ఇప్పటివరకు 2.36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని, ఇంకా 1.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనాల్సి ఉందన్నారు. అక్కడ కటింగ్ లేకుండా కొనుగోళ్లు జరుగుతుండగా, జగిత్యాల జిల్లాలో మాత్రం కటింగ్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం మంత్రి అసమర్థతకే నిదర్శనమని విమర్శించారు. రైతుల సమస్యలపై జిల్లా మంత్రి స్పందించకుండా రీల్స్ వీడియోలపై ఆసక్తి చూపుతున్నారని, రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షులు రాచూరి శ్రీధర్,మోహన్ రెడ్డి, బుచ్చి రెడ్డి,పట్టణ అధ్యక్షులు రాంబాబు,పాకాల రాజయ్య, మిట్ట తిరుపతి,ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలకు భారీగా హాజరైన నాయకులు



**వీణవంక, మే 24(ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 62వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి ఎదిగి నేడు టీపీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న గొప్ప నాయకుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సేవలను కొనియాడారు. అలాగే ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్ష పదవిలో ఉన్న సమయంలో విద్యార్థి లోకానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచ్ అందె శ్రీమతి-కుమార్, జిల్లా కార్యదర్శులు వావిలాల సత్యనారాయణ, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎండీ రషీద్ పాషా, టౌన్ ఉపాధ్యక్షులు మోటం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బండారి లక్ష్మణ్, ఉయ్యాల నాగరాజు, మాజీ సర్పంచ్‌లు మేకల ఎల్లారెడ్డి, చిన్నాల ఐలయ్య, పంజాల సతీష్, నాయకులు జున్నుతుల మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవి నళినికాంత్‌ను పరామర్శించిన కొప్పుల ఈశ్వర్

**ధర్మారం,మే 24 (ప్రజాజ్యోతి న్యూస్):** ధర్మారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దేవి నళినికాంత్‌కు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిగిన నేపథ్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన నళిని కాంత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వైద్యులతో మాట్లాడారు. త్వరగా కోలుకుని ప్రజాసేవలో తిరిగి చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అక్రమ మొరం రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**బోయినిపల్లి,మే24 (ప్రజా జ్యోతి):** బోయిని పల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామ స్టేజి వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా టీఎస్ 03 టి 4878 నెంబర్ గల టిప్పర్ లారీ ఎలాంటి అనుమతులు లేకుండా మొరం అక్రమంగా రవాణా చేస్తున్నందున పోలీసులు టిప్పర్ డ్రైవర్ బొజ్జ అఖిల్ ని అదుపులోకి తీసుకొని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బోయినిపల్లి మండల ఎస్సై రమాకాంత్ తెలిపారు.




## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



**కథలాపూర్, మే 24(ప్రజాజ్యోతి):** గత నెలలో కలికోట గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గంభీర్‌పూర్ గ్రామానికి చెందిన బూస గంగాధర్ కుటుంబాన్ని 1999-2000 చెందిన తోటి పూర్వ విద్యార్థులు పరామర్శించారు. ఆదివారం గంగాధర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గంగాధర్ కుటుంబానికి అండగా నిలిచి స్నేహితుడి పట్ల మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు రూ. 50 వేల నగదు సహాయాన్ని అందజేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలబడటం సమాజానికి అవసరమని భవిష్యత్తులో గంగాధర్ కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు సహాయం అందుకున్న గంగాధర్ కుటుంబ సభ్యులు పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర అసోసియేషన్ ఎన్నికలు

### - అధ్యక్షుడిగా గుగ్గిల రాజు ఎన్నిక

**రాయికల్ మే24 (ప్రజాజ్యోతి)** శ్రీ విఘ్నేశ్వర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా గుగ్గిల రాజు ఎన్నికయ్యారు. ఆయనకు 34 ఓట్లు రాగా, ప్రత్యర్థి సవనపెల్లి అరవింద్‌కు 19 ఓట్లు లభించాయి. గుగ్గిల రాజు 15 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. కోశాధికారిగా నాయిని శివకుమార్ ఎన్నికయ్యారు. ఆయనకు 34 ఓట్లు రాగా, ఎదురుగట్ల శ్రీకాంత్‌కు 20 ఓట్లు వచ్చాయి. నాయిని శివకుమార్ 14 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా కోరుకొండ శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు.



## పండ్లు పంపిణీ చేసిన డాక్టర్ వెంకటేశ్వర్లు



**కరీంనగర్ టౌన్, మే 24(ప్రజాజ్యోతి)** టి పి సి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా స్థానిక నగరంలోని ప్రభుత్వ వ-యోవృద్ధుల, దివ్యాంగుల ఆశ్రమంలో మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ డా. ఆర్. వెంకటేశ్వర్లు ఆదివారం వృద్ధులకు, దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజలకు సేవ చేసే శక్తి, ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసే నాయకత్వ లక్షణాలు ఆయనలో ఉన్నాయని కొనియాడారు.

## వేములవాడలో రేపు విద్యుత్ నిలిపివేత



**వేములవాడ,మే,24:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలో విద్యుత్ మరమ్మతుల పనుల కారణంగా సోమవారం మే 25 తేదిన పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు వేములవాడ పట్టణ ఏఈ సిద్ధార్థ ఒక ప్రకటనలో తెలిపారు ఈ విద్యుత్ అంతరాయం భగవంతరావ్ నగర్ శివ సాయి నగర్ లేబర్ అడ్డా పోలీస్ స్టేషన్ ఏరియా, భీమేశ్వరాలయం వీధి, చెక్కపల్లి రోడ్ మరియు గుడి ముందు ఏరియాలలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా నిలిపివేత కారణంగా వినియోగదారులు పనులను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని మరియు ఈ విషయంలో సహకరించాలని పట్టణ ఏఈ సిద్ధార్థ కోరారు

## షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం పశుగ్రాసం దగ్ధం.



**కొనరావుపేట, మే.24(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాన్స్ఫార్మర్ నుంచి ఎగిసిన మంటలు సమీపంలో నిలువ ఉంచిన రైతు నందగిరి రఘు కు చెందిన గడ్డి కట్టలకు వ్యాపించడంతో అవి పూర్తిగా దగ్ధమయ్యాయి. గడ్డి కట్టలతో పాటు పైపులు సర్వీస్ వైర్ పూర్తిగా కాలిపోయాయి. స్థానికులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో రైతుకు లక్ష రూపాయల వరకు ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**బోయినిపల్లి,మే24(ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండల కేంద్రం లో 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ అలనాటి తీపి గుర్తులు నెమరు వేసుకున్నట్లు పేర్కొన్నారు. పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన కార్యవర్గ ఎన్నిక

**రాయికల్, మే 24 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో గుడేటి రెడ్డి రైతు సంఘం కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. కుల సభ్యులందరు కలిసి అధ్యక్షులుగ ఏనుగు కాశిరెడ్డి,ఉపాధ్యక్షులుగా ఎల్లాల రాజేంధర్ రెడ్డి,కార్యదర్శిగా ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా చిట్టెటి రఘునందన్ రెడ్డి లను సలహాదారులుగా సోమ లక్ష్మారెడ్డి ఏనుగు రవీందర్ రెడ్డిని ఎన్నుకున్నారు.వీరు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గానికి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## రాయికల్‌లో వడదెబ్బ విషాదం.. ఇద్దరు వృద్ధురాళ్ల మృతి

**రాయికల్, మే 24 (ప్రజా జ్యోతి)** రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో ఎండల తీవ్రత ఇద్దరు వృద్ధురాళ్ల ప్రాణాలను బలితీసుకుంది. వడదెబ్బ కారణంగా వేర్వేరు వార్డులకు చెందిన ఇద్దరు మహిళలు మృతి చెందడంతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది. మున్సిపాలిటీ ఎనిమిదో వార్డుకు చెందిన శ్రీగద్దె భూమక్క అనే వృద్ధురాలు నిన్న వడదెబ్బతో ఇంట్లోనే మృతి చెందారు. ఆమెకు నలుగురు కుమారులు ఉండగా, వారిలో ఒకరు గతంలోనే మృతి చెందారు. మరో ఇద్దరు ఉపాధి నిమిత్తం దుబాయ్‌లో ఉండగా, ఇంకొక కుమారుడు మానసిక వికలాంగుడిగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కోడళ్లు సమీపంలో వేర్వేరు ఇళ్లలో నివసిస్తున్నారు. భూమక్క నిన్నటి నుంచి బయటకు కనిపించకపోవడంతో శనివారం కోడళ్లు ఇంట్లోకి వెళ్లి చూడగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు గుర్తించారు. అనంతరం ఆదివారం రోజు అంత్యక్రియలు నిర్వహించారు. అలాగే రాయికల్‌లోని పోచమ్మవాడకు చెందిన ఎద్దండి రాజవ్వ (85) కూడా వడదెబ్బ కారణంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. రాయికల్ మండలంలో ఆదివారం ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో పలువురు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. వృద్ధులు, చిన్నారులు అత్యవసరం లేకపోతే బయటకు రావద్దని స్థానికులు సూచిస్తున్నారు.

# రైతులు వరి కొయ్యలు కాల్చొద్దు

### -అగ్నిప్రమాదాలు, భూసార నష్టం ప్రమాదం: మేడిపల్లి పోలీసులు

**మేడిపల్లి, మే 24 (ప్రజాజ్యోతి):** మేడిపల్లి, భీమారం మండలాల పరిధిలో రైతులు వరి కొయ్యలను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మేడిపల్లి పోలీసులు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం ముందు సాగు పనుల్లో భాగంగా కొంతమంది రైతులు వరి కొయ్యలను తగులబెడుతున్నారని, దీనివల్ల మంటలు అదుపుతప్పి ఈత వనాలు, తాడిచెట్లు, మామిడి తోటలు, పామాయిల్ తోటలు, కరెంటు మోటార్లు దగ్ధమై ఇతరులకు తీవ్ర నష్టం కలుగుతోందని తెలిపారు. గ్రామ శివార్లలో ఉన్న ఇండ్లు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులకు కూడా అగ్నిప్రమాద ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు, భూమిలో సహజ సిద్ధంగా ఉండే సాగుకు ఉపయె ా గపడే సూక్ష్మ జీవులు, క్రిమికీ టకాలు నశిస్తాయని పేర్కొన్నా రు. రైతులు అప్రమ త్తంగా వ్యవ హరించి వరి కొ య్యలను కాల్చ కుండా ప్రత్యా మ్నాయ మా ర్గాలను అనుసరి ంచాలని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీయకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై శ్రీధర్ రెడ్డి కోరారు.




# రాయికల్ ప్రథమ పోచమ్మ తల్లికి బోనాలు



**రాయికల్, మే 24 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణంలోని కేశవ నగర్ లో విశ్వబ్రాహ్మణ మనుమయ భక్త బృందం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి ఆదివారం బోనాలు ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా మాటలు ఇంటింటికి బోనం తీస్తూ డప్పు చప్పుల్లు మరియు పోతరాజుల నడుమ భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. రాయికల్లో ప్రథమ పోచమ్మ తల్లికి గత సంవత్సరం పున విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటు చేసిన సందర్భంగా 11 నెలలలో మారుబోనం తీయడానికి విశ్వబ్రాహ్మణ కులస్తులు అందరూ కలిసి ఐకమత్యంతో ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి నరహరి, గట్టుపల్లి శ్రీనివాస్, గట్టుపల్లి నర్సయ్య, పెడివెల్లి నడిపి నర్సయ్య,ఇమ్మడి విజయ్ కుమార్, పెడివెల్లి అభినవ్, గట్టుపల్లి రవి కిరణ్, గట్టుపల్లి నవీన్ లతోపాటు భక్తులు మాతలు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపట్నం గౌడ సంఘం అధ్యక్షుడిగా కాసారపు ప్రవీణ్ గౌడ్ ఎన్నిక

**గొల్లపెల్లి మే 24 (ప్రజాజ్యోతి)** గొల్లపెల్లి మండలం రాఘవపట్నం గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా కాసారపు ప్రవీణ్ గౌడ్ ఉపాధ్యక్షుడిగా కాసారపు తిరుపతి గౌడ్ తండ్రి బుచ్చిరాంలు ఎన్నికయ్యారు అలాగే సంఘం కార్యవర్గ సభ్యులుగా కాసారపు శంకరయ్య గౌడ్, బుర్ర నరేష్ గౌడ్, పొన్నం రాజన్న గౌడ్, బుర్ర వెంకటేష్ గౌడ్, బుర్ర జనార్ధన్ గౌడ్, మరియు బుర్ర దేవేందర్ గౌడ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనరా ఎన్నికైన కార్యవర్గానికి గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్, సంఘ పెద్దలు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు ఈ ఎన్నికల కార్యక్రమంలో రాఘవపట్నం గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అ-



రవింద్ గౌడ్ మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతి గౌడ్ మాజీ ఎంపిటిసి బుర్ర రాజేందర్ గౌడ్ మెరుగు రవి గొల్లపల్లి సత్యం గౌడ్ బుర్ర ఆంజనేయులు గౌడ్ లతో పాటు గౌడ కుల పెద్దలు యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం



**రాయికల్, మే 24 (ప్రజా జ్యోతి)** సాయిరాం హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన చిల్డ్రన్స్ హెల్త్ క్యాంప్‌కు గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. శిబిరంలో సుమారు 100 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒడ్డెలింగపూర్ గ్రామ సర్పంచ్ బండారి మానస సాయిరాజ్, ఉప సర్పంచ్ భూక్యా శంకర్, మంథ్యా నాయక్ తండా సర్పంచ్ తిరుపతి, ఉపసర్పంచ్ సూర్య, చింతలూర్ సర్పంచ్ రమేష్, ఒడ్డెర కాలనీ సర్పంచ్ చంద్రశేఖర్, వెంకటేష్, రాజు, సాయిలు, మహేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో ఇలాంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం వల్ల చిన్నారుల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించే అవకాశం ఉంటుందని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు.

